
# కాగితంపూలు



పెద్ద కథ

రైలు చిన్న కుదుపుతో ఆగింది. కిటికీలోనుండి వెలుపలకు చూశాను. ఏదో చిన్న స్టేషను. గుడ్డి వెలుతురు చీకటిని పూర్తిగా పారద్రోలలేక ముఖం చిన్నబుచ్చుకున్నట్లుంది. అర్ధరాత్రి కావడంవల్ల స్టేషను చాలా నిర్మానుష్యంగా ఉంది. చెట్లకింద కూర్చొనివున్న ఒకరిద్దరు ప్రయాణీకులు ఆ గుడ్డి వెలుతురులో అస్పష్టంగా కనిపిస్తున్నారు.

అమ్మ మెల్లిగా, ఆయాసంగా మూలిగింది.

బరువుగా శ్వాస తీస్తు అమ్మవేపు చూశాను. ఆమె ఎక్కువగా ఆయాసపడుతూంది. బాధ అంతా నొక్కిపెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆమె ముఖ పైకి వెలుగుతూంది. ఆ స్థితిలో అమ్మను చూడగానే హృదయాన్ని పిండేస్తున్నట్లుంది. ఎవరి పెట్టెమీదో నాల్గోవంతు స్థలం చేసుకుంటే. దానిమీద కూర్చోలేక అవస్థతో బాధపడుతూంది. అంత జబ్బు మనిషిని ఫస్ట్‌క్లాసులో తీసుకుపోవాలి వ్యాధికి. కానీ, ఫస్ట్, సెకండ్ క్లాసుల్లో తీసుకువెళ్ళను నాకు తాహతేదీ? నేను రైలు ఎక్కినప్పటినుండి నిలుచునే ఉన్నాను. బరువుగా నిట్టూర్పు విడుస్తూ పెట్టె అంతా కలయజూశాను. ఎవ్వరూ నావేపు చూడటంలేదు. నా అవస్థ గమనించలేదు. ఎవరి ఊహల్లో వాళ్ళు తేలిపోతున్నారు. కిటికీదగ్గర కూర్చున్న అమ్మాయిమాత్రం నావేపు ఒకటి రెండుసార్లు జాలిగా చూసింది. ఏదో చెప్పాలని ప్రయత్నించి మానివేసినట్లుకూడా అనిపించింది నాకు.

గార్డు ఈల వేశాడు. ఇంజన్ ఇక ముందుకు సాగిపోయేందుకు సిద్ధంగా ఉన్నట్లు కూత కూసింది.

కిటికీదగ్గర కూర్చున్న అమ్మాయి లేచి నిలుచుని, "ఆమెనిలా కూర్చోబెట్టండి! నేను కాసేపు నిలుచుంటాను" అంది.

అదంత పెద్ద సహాయం కాకపోవచ్చు. కాని ఆ పరిస్థితిలో గొప్ప సహాయంగానే తోచింది నాకు.

చేతులెత్తి మొక్కలేదుగాని, మనస్సులోనే అంజలి ఘటించాను.

అమ్మను లేపాను. ఆ అమ్మాయే అమ్మను లేవనెత్తి పడుకునేందుకు వీలుగా, కాస్త సుఖంగా ఉండేటట్లు కూర్చోబెట్టింది తన సీట్లో.

కృతజ్ఞతాపూర్వకంగా చూశాను ఆమె కళ్ళలోకి.

అమ్మ కూర్చున్న పెట్టెమీద కూర్చుంటూ మౌనంగా చూపులు మార్చుకుంది. బహుశః తను చేసిన ఆ చిన్న సహాయానికి కృతజ్ఞతాభివందనలు స్వీకరించడం ఇష్టంలేదేమో?

రైలు ముందుకు సాగింది.

అమ్మ తిరిగి బరువుగా కళ్ళు మూసుకుంది.

ఆమెముఖంలో బాధారేఖలు స్పష్టంగా కదులుతున్నాయి.

రోగం, వృద్ధాప్యం ఆమె స్వరూపాన్ని పూర్తిగా మార్చివేశాయి.

నాలుగు సంవత్సరాలక్రితం నాన్న ఉన్నప్పుడు ఆమెరూపం అతి మనోహరంగా ఉండేది.

ఆ భావనతో కళ్ళు చెమ్మగిల్లాయి.

కన్నీటిపొరగుండా కిటికీలోనుండి దూరంగా చూశాను.

అస్పష్టమైన రేఖలతో ఆనాటి అమ్మ రూపం కన్నులముందు కదిలింది.

పసుపు రాసుకున్న ముఖంమీద ఎఱ్ఱటి కుంకుమ ఎప్పుడూ కలకలలాడుతూ ఉండేది. తీర్చిదిద్దిన రూపురేఖలు. నిండైన విగ్రహం. ముఖంలో ఎప్పుడూ ప్రశాంతత తొణికిసలాడుతూండేది.

నాన్న చనిపోయిన ఆరు నెలలకల్లా ఆమె రూపం పూర్తిగా మారిపోయింది. దానికితోడు ఈ కడుపునొప్పి రావడంతో మరీ గుర్తుపట్టలేనంతగా మారిపోయింది.

అసలు ఈ రోజు ఆమెను ఎవ్వరూ గుర్తుపట్టలేరేమో?

నాన్న మరణం ఆమెకు తీరని ఆవేదన కలిగించింది.

ఆమె జీవితంలో అది ఎదురుచూడని సంఘటన. అనుకోకుండా పడిన పిడుగువంటిది.

దానితో కుప్పగా కూలిపోయింది.

కాని అమ్మ ఒక్కతేనా అలా అయింది?

తను?

తనుమటుకు మిగిలిన శక్తినీ, ధైర్యాన్నీ కూడ దీసుకుని, తనను చూసి వికృతహాసం చేస్తున్న విధికి ఎదురుగా నిలుచున్నాడు మొండిగా.

నాన్న చనిపోయేనాటికి బి. ఎ. పూర్తిచేసి ఒక చిన్న ఉద్యోగంలో కుదురుకొన్నాడు.

వెన్న పడేటప్పుడు బాన పగిలినట్లు అప్పుడప్పుడే అభివృద్ధిలోకి వస్తున్న తమ సంసారం నాన్న మరణంతో అతి దారిద్ర్యావస్థలోకి దిగజారింది.

ఉన్నది ఓ చిన్న ఇల్లు. అప్పు దాని ధరకు రెట్టింపు ఉంది. చేస్తున్న ఉద్యోగం మాని ఆ ఇంటిమీద అప్పు తెచ్చి వ్యాపారం ప్రారంభించారు నాన్న.

కాని, నాన్న చనిపోయాక తెలిసిన విషయం, కొన్ని సంవత్సరాలుగా వ్యాపారంలో లాభాలు లేవని, అన్ని రోజులుగా తింటున్నది అసలుతాలూకు డబ్బేననీను!

అప్పులవాళ్ళు వాళ్ళలో వాళ్ళే తన్నుకోసాగారు. చివరకు కోర్టువరకు వెళ్ళవలసివచ్చింది పరిస్థితి. ఇల్లు వేలం వేశారు.

ఆ నాడు అమ్మ ముఖం చూడలేకపోయాడు తను.

అతి హృదయవిదారకమైన సంఘటన అది.

చివరికి రూపాయికి అర్ధరూపాయి చొప్పున తీసుకుని అప్పులవాళ్ళు సంతృప్తిచెందారు.

తనకు మిగిలిందంటూ ఏమీ లేదు, రిక్తహస్తాలు

దగ్గిర దగ్గిర గంటవరకూ కాచుకొని ఉన్నాము.

తొమ్మిదిన్నర ఆ ప్రాంతంలో రిక్షా దిగింది డాక్టరమ్మ. చాలామంది ఆమె వెంట నమస్కారాలు చేస్తూ వెళ్లారు.

నాకేం చేయాలో తోచలేదు.

ఆ క్యూని చూస్తే ఒక్కసారి భోరున ఏడవాలని పించింది.

కాని, మగవాడై పుట్టినందుకు ఆ పని చేయలేక పోయాను. నిశ్శబ్దంగా చూస్తూ నిలుచున్నాను. దగ్గిర దగ్గిరగా పదకొండు గంటలకు క్యూ కరిగిపోయింది.

అమ్మను తీసుకుని వెళ్లాను.

డాక్టరమ్మ వెళ్లేందుకు సిద్ధపడుతూంది. నన్ను చూడగానే చూపులు రిస్టువాచీవేపు మళ్లించింది. తరవాత నావేపు చూసింది. 'ఇంత ఆలస్యంగా వచ్చావేం?' అన్నట్లున్నాయి ఆమె చూపులు.

''ప్లీజ్! రాత్రినుండి ఎక్కువగా బాధపడుతూంది

**1968-69 లో మీ అదృష్టము**

ఏదైన ఒక పుష్పం పేరున్న, మీ చిరునామా యున్న వ్రాసిన ఒక పోస్టు కార్డు మాత్రం పంపండి. మీకు వచే 12 నెలలలో వ్యాపారంలో లాభ నష్టములు, ఉద్యోగంలో ప్రమోషను, బదిలీ, సంతానం, వివాహం, సౌఖ్యం, మొదలైన వివరములు, దుష్టగ్రహ వీక్షణలకు శాంతి విధానములతో



పాటు రు 1.25 పై లకు పంపగలము. పోస్టే జి అదనం. ఒకసారి చూచిన మీకే తెలియగలదు.

**PT. DEV DUTT SHASTRI**
Raj Jyotshi (APW)
P.B. No. 86, JULLUNDUR CITY

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!

DOL-127 TEL

( 31 వ పేజీ తరువాయి )

అమ్మ. కాస్త పరీక్షించి మందు ఇవ్వండి!''

ఆమె చూపులతో నన్ను పరీక్షించసాగింది.

''ఇలా కూర్చోబెట్టండి!'' అంది తరవాత చూపులు తిప్పుకుంటూ.

కొన్ని క్షణాలకన్నా ఎక్కువసేపు ఆమె అమ్మను చూడలేదు.

కాగితంమీద ఏదో వ్రాసిస్తూ, ''ప్రమాదం లేదు. మీకు వీలైతే ఇంటికి తీసుకురండి!'' అంటూ ముందుకు సాగిపోయింది.

నేను విభ్రాంతుడనై అలాగే చూస్తూ ఉండిపోయాను.

ఎవరో పలకరించడంతో చూపులు తిప్పిచూస్తే, తెల్లని గౌనులో ర్రైల్లో కలిసిన అమ్మాయి( సులోచన! ) చిరునవ్వుతో ఎదురుగా నిలుచునిఉంది.

''ఇక్కడికి తీసుకువచ్చారా అమ్మను?''

దానికి జవాబేం తోచలేదు.

అపరాధం చేసినవాడిలా తల దించుకున్నాను.

''ఇలాంటి ట్రీట్‌మెంటు పనికిరాదండీ అమ్మకు!'' అమ్మ ముఖంలోకి చూస్తూ అంది.

''అమ్మను హాస్పిటల్లో చేర్పించాలనుకుంటున్నాను.''

సూటిగా ఆమె కళ్లల్లోకి చూడలేక పక్కచూపులు చూస్తూ అన్నాను.

''అయితే, డాక్టరమ్మ ఇంటికి వెళ్లవలసిందే!'' అదోరకంగా నవ్వుతూ అంది.

నేను ఉలిక్కిపడి, తల ఎత్తి చూశాను.

''అక్కడ దర్శనం చేసుకుంటేనే, ఇక్కడ ప్రసాదం లభిస్తుంది!''

''పట్టి దర్శనమేనా?'' అమాయికంగా ప్రశ్నించాను.

''దేవుళ్లు అలా ఒప్పుకుంటారేమోగాని, మానవులలా ఒప్పుకోరండి! దర్శనంతోపాటు ముడుపుకూడా చెల్లించుకోవలసిందే!''

అచేతనుడనై అలాగే నిలుచుండిపోయాను.

ఆమె జాలిగా నావేపు చూసి ముందుకు సాగిపోయింది.

నా హృదయం బరువుగా తయారయింది.

ఆ నీళ్లమందు సీసాలో పోయించుకుని అమ్మ దగ్గిరకి వచ్చాను.

తరవాత ఏం చెయ్యాలో అర్థంకాలేదు.

అమ్మతో ఈ విషయాలన్ని ప్రస్తావించలేదు.

ముందు చినమామ ఇంటికి వెళ్లడం మంచిదేమో అన్న ఆలోచన రాగానే రిక్షాకోసం చూడసాగాను.

* * *

సూర్యుడు బాగా నడినెత్తిమీదికి వచ్చాడు. ఎండ మరీ కాల్చివేస్తోంది. చెమటకు చొక్కా అంతా తడిసిపోయింది. జేబులోనుండి మాసి నలిగిపోయిన కార్డు తీసి దానిలోఉన్న డోర్ నంబరు కొరకు అన్వేషణ సాగించాను. ఆ కార్డు ఎన్నో సంవత్సరాలక్రితం చినమామ వ్రాసింది. నాముందు అమ్మ కూర్చున్న రిక్షా వెళ్లిపోతూంది. కాదనుకుని ముందుకు వెళ్లిన ఇంటికే కాసేపటికి తిరిగి రావలసివచ్చింది. ముందుగదికి తలుపు, గోడలుమటుకే ఉన్నాయి. పైకప్పు లేదు. ఎండకు దృష్టి సరిగ్గా లేదేమోనని కార్డువేపు, తలుపువేపు మార్చి మార్చి చూస్తూ కాసేపు నిలుచున్నాను.

చివరి కో నిర్ణయానికి వస్తూ తలుపు తట్టాను.

రెండు నిమిషాలు జరిగినా ఎలాంటి జవాబురాలేదు.

ఆ ఇల్లు కాదేమో అన్న సందేహం కలగసాగింది.

అయినా, చివరి ప్రయత్నంగా ముందుసారికన్న పెద్దగా తట్టాను.

మరునిమిషం తలుపు తెరుచుకుంది.

పావడా,జాకెట్టూ వేసుకున్న ఓ రెండు జడల అమ్మాయి నా ఎదురుగా నిలుచుంది. వయస్సు పన్నెండు సంవత్సరాలుండవచ్చు.

''ఎవరు కావాలి?'' వినయంగా, స్పష్టంగా ప్రశ్నించింది.

''కేశవరావుగారిల్లిదేనా?''

''ఇదే, లోపలికి రండి!''

''వారున్నారా?''

''లేరు.''

''ఎక్కడికి వెళ్లారు?''

''తెలీదు.''

''పోనీ, ఎప్పుడు వస్తారో చెప్తారా?''

''ఊహు . . .'' ఆ అమ్మాయి తల అడ్డంగా ఊపింది.

''ఎక్కడికి వెళ్లారో తెలియదు. ఎప్పుడు వస్తారో తెలియదు. అయితే, ఇది మీ ఇల్లేనా?'' అని నవ్వును తెచ్చుకుంటూ అన్నాను.

ఆ అమ్మాయి కనురెప్పలు నా కళ్లలోకి చూసింది.

ఆమె కన్నులు చెమ్మగిల్లినట్లనిపించింది నాకు.

''ఎవరు, సంధ్యా?'' అంటూ ( సులోచన, నవ్వు ) అక్కడికి వచ్చింది.

ఇద్దరమూ క్షణకాలంపాటు స్థాణువులమై నిలుచుండిపోయాము.

ముందుగా ఆమే తేరుకుని అంది:

''మీరా!'

''నేనే!''

''నాతో ఏదన్నా పనుండిగాని వచ్చారా?''

''దీనిలో ఉన్న అడ్రసుప్రకారం ఇది మా మామగారి ఇల్లు!'' చేతిలో ఉన్న కార్డు చూపిస్తూ అన్నాను.

''అంటే, మీరు మా బావగారన్నమాట!''

నేను కళ్లెత్తి చూశాను.

ఆ మాట అంటున్నప్పుడు ఆమె ముఖంలో కోటి దీపాలు ఒక్కసారిగా వెలిగిన ట్లనిపించింది.

'నువ్వు, నా ఊహల్లోని నిర్మలవేనా!' అని అనాలను కుని, మానుకుని, ''అయితే నువ్వు నిర్మలవన్నమాట?'' అన్నాను నవ్వుతూ.

మామ ఇంటికి చేరుకున్నాన్న సంతోషం నా హృదయంలో అంతటా ఆవరించినా, ఒక మూల ఏదో బాధ తొంగి తొంగి చూస్తూంది.

మొదట అర్థం కాలేదుగానీ, తరవాత మెల్లిగా

అవగతమయింది, నా ఊహలలోని నిర్మలకూ, ఈ నిర్మలకూ పోలికలు లేవందుకేమోనని!

"అమ్మా! రాజత్తా, బావా వచ్చారే!" సంతోషంగా అరుస్తూ లోపలికి వెళ్ళింది సంధ్య.

నేను రిక్షా అతనికి డబ్బు ఇచ్చాను. నిర్మల వెళ్ళి అమ్మను తీసుకునివచ్చింది.

లోపలి గదిలోకి వెళ్ళాం అందరము. లోపలి గది కొంత ఫర్వాలేదు. అత్త సాదరంగా ఆహ్వానించింది.

అత్తనుకూడా ఎప్పుడో పదేళ్ళక్రితం చూశాను. అప్పుడు చాలా అందంగా ఉండేది.

కానీ, ఈ రోజు గుర్తుపట్టలేనంతగా మారి పోయింది. తలంతా ముగ్గుబుట్టలా ఉంది.

ముఖంలో జీవకళ అనలే లేదు.

"బాగున్నారా, అత్తా?" పలకరించాను.

అత్త కళ్ళనుండి నీళ్ళు జలజలారాలాయి.

అప్రయత్నంగా నా కళ్ళు చెమ్మగిల్లాయి.

గదిలోనే అమ్మకోసం మంచం వేసి పక్క సరిచేసింది నిర్మల. ఎండదెబ్బకు మరీ సొమ్మసిల్లి నట్లయింది అమ్మ. మంచంమీద పడుకుని అత్తను నిర్మలా సంధ్యలను దగ్గిరికి పిలిచింది అమ్మ. వాళ్ళ ముఖాల్లోకి ఆప్యాయంగా చూసింది కాసేపు. నిర్మల సంధ్యను చాటుకు పిలిచి ఏదో చెప్పి పంపింది.

"అన్న ఎక్కడికి వెళ్ళాడు? ఎప్పుడు వస్తాడు?" అడిగింది అమ్మ నీరసించిన కంఠంతో.

ఆ ప్రశ్నకు అత్త దోసిట్లో ముఖం దాచుకుంది.

నేను నిర్మల కళ్ళల్లోకి ప్రశ్నార్థకంగా చూశాను.

"నాలుగేళ్ళయింది, బావా, నాన్న వెళ్ళిపోయి. ఈ విషయం మీకు తెలుసనే అనుకుంటున్నాను." తప్త కంఠంతో అంది నిర్మల.

"ఎలా తెలుస్తుంది, నిర్మలా?" ఆశ్చర్యంతో, ఆవేదనతో ప్రశ్నించాను.

"అయితే నేను వ్రాసిన ఉత్తరం అందలేదా? నువ్వు నాన్నకు వ్రాసిన ఉత్తరానికి నేను సమాధానం వ్రాశానే?"

"అందలేదు. నాన్నచనిపోయాక ఆ ఇల్లు మార్చాము. ఆ మారకంలో ఉత్తరంకాస్తా మధ్యలో జారిపోయిం దేమో? పోనీ, మరో ఉత్తరం వ్రాసి ఉండవచ్చునుగా?"

"ఒక ఉత్తరానికి జవాబులేనప్పుడు మరో ఉత్తరం ఎలా వ్రాయను, బావా?"

"ఇంతకీ మామ ఎక్కడికి వెళ్ళిపోయినట్లు?"

"ఎక్కడికో తెలియదు. ఎదురుచూసి చూసి అందరి కళ్ళూ కాయలు కాచాయేగానీ, ఆయన మటుకు తిరిగి రాలేదు. ఇక వస్తారన్న నమ్మకం మా కెవ్వరికీ లేదు." కన్నీటిని ఆపుకునేందుకు ప్రయత్నిస్తూ అంది నిర్మల.

సాటి మానవుడు నిరాశాంధకారంలో, దుఃఖసాగ రంలో మునిగి ఆశనే పోగొట్టుకున్నప్పుడు సానుభూతితో నిండిన ఒక్క మాట చెప్పడం నా ధర్మమేమో అనిపించింది. అది సంభవమా కాదా అన్న విషయానికి స్థానం లేదు.

"రారని ఖచ్చితంగా ఎలా చెప్పగలవు, నిర్మలా? ఏనాటికైనా మామ తిరిగి రావచ్చు. ఆ మాటకి వస్తే ఈ రోజు వచ్చేందుకు అవకాశముంది." నిర్మల ముఖం లోకి చూస్తూ అన్నాను.

నాలుగు సంవత్సరాలక్రితం వెళ్ళిన చినమామ తిరిగి ఈ రోజు వస్తారన్న నమ్మకం, ఆశ నాకూ లేవు.

"అంత అదృష్టం మాకు లేదు, బావా!" చూపులు వాల్చి జీరగొంతుతో అంది నిర్మల.

అమ్మ కళ్ళల్లో నీళ్ళు సుళ్ళు తిరుగుతున్నాయి.

అత్త నిశ్శబ్దంగా రోదిస్తూంది.

నా గుండెలు బరువుగా తయారయ్యాయి.

"రోజు కో సారన్నా కన్నీరు కార్చకుండా ఉండదు అమ్మ. నిరంతర వేదనతో ఆమె ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింది. నాన్ననేకాదు, అమ్మనుకూడా పోగొట్టు కుంటానేమోనన్న భయం నన్ను సదా కలవరపెడు తూంది." తప్తకంఠంతో అంది నిర్మల.

"అవేం మాటలు, తల్లీ! మీరంతా సంతోషంగా ఉన్నారనీ, మిమ్మల్ని అందరిని ఒక్కసారి చూచి మీ మధ్య ప్రాణం విడుద్దామనీ ఎంతో ఆశతో వచ్చాను. తీరా చూస్తే . . ." కాస్త ఆయాసంగానే అంది.

"గతాన్ని తలచుకుని బాధపడకు, నిర్మలా!" నిర్మల వేపు బాధగా చూస్తూ అన్నాను.

ఏదేదో చెప్పాలని మనస్సు ఉరకలువేసింది. కానీ, ఏమీ చెప్పలేకపోయాను.

నిర్మల వెంటనే పైటచెరగుతో కళ్ళు తుడుచుకుని అమ్మ ముఖంలోకి చూస్తూ మందస్మిత వదనంతో అంది:

"నాన్న లేరని దిగులుపెట్టుకోకత్తా! నాన్న ఉన్న ప్పుడు ఈ ఇంట్లో నీ కెంత హక్కు ఉందో, ఈ రోజు అంత హక్కే ఉంది. ఆత్మీయులంతా దూరమయ్యా రని బాధపడని రోజు లేదు. ఒకే ఊళ్లో ఉన్నామన్న మాటేగానీ, పెదనాన్న మమ్మల్ని గురించి అసలు పట్టించుకోరు. మీరు చూడబోతే దూరంగా ఎక్కడో అడ్రసుకూడా తెలపకుండా ఉండిపోయారు. ఏదో వెలితిగా ఉండేది. ఈ రోజు మీరు వచ్చారు. అంతే చాలు. నా కెంత సంతోషంగా ఉందని, అత్తా! నీ కడుపు నొప్పి నాలుగు రోజుల్లో మాయమయ్యేటట్లు చేస్తాను!"

అమ్మ బరువుగా నవ్వింది.

ఆ ఆత్మీయతకు నా కళ్ళు చెమర్చాయి.

అంతటి ఆత్మీయత లోపించిన గతం అంతా తీరని నష్టానికి గురిఅయినట్లు అనిపించసాగింది.

అత్త ఉన్నపళంగా లేచి చాప పరుచుకుని పడుకుంది.

నేను కంగారుగా చూచాను నిర్మల ముఖంలోకి.

"అంతే, బావా! ఏడిస్తే ఆమెకు తలపోటు వస్తుంది. నరాలు ఎక్కువగా బలహీనమయ్యాయి. ప్చ్! ఒక్కొసారి ఎక్కడలేని నిరాశ నన్నావరిస్తుంది. కాని, నాకు నేనే ధైర్యం చెప్పుకుని ఎలాగో నిలదొక్కు కుంటాను. నేనే నిరాశతో కుంగిపోతే వీళ్ళనందరిని ఎవరు చూస్తారు?"

అమ్మ నిర్మల తల నిమిరింది ప్రేమగా, దుఃఖంగా, గర్వంగా, సంతోషంగా. ఇంకా ఎన్నో భావాలు నా కర్థం కానివి ఆమె ముఖంలో చూచాను.

సంధ్య వచ్చింది, సంచినిండుగా ఏవో తీసుకుని.

నిర్మల లేచి సంచిలోనుండి నారింజ తీసి సంధ్యచేతి కిస్తూ, "అత్తకు రసం తీసి ఇవ్వు. నేను ఈలోపల వంటింట్లో కాస్త పని చూచుకుంటాను" అంది.



**అందం ఆనందం**

**ఫోటో — సి. ఎస్. రావు (భోపాల్)**

లోపలికి వెళుతూ వెళుతూ నావేపు చూసి, తప్పు చేసినట్లుగా బాధపడుతూ, "అయ్యో! నిన్ను నిలుచో బెట్టే ఇంతసేపూ మాట్లాడానన్నమాట! సంధ్యా, నువ్వయినా చెప్పకూడదూ? అలా కూర్చో బావా, కుర్చీలో!" అని, ఆ గదిలో ఉన్న ఒక కుర్చీవేపు చూపులు తిప్పి అంది.

నేను నవ్వుతూ అన్నాను:

"నా మర్యాదలకు భంగం కలిగిందని నువ్వు బాధ పడకు, నిర్మలా! నేను కూర్చుంటానుగానీ, నువ్వు వెళ్ళి నీ పనేదో చూచుకో."

నిర్మల వెళ్ళిపోయింది. మేము కూర్చున్న గది నానుకుని చిన్న వరండా ఉంది. దాన్నే వంటకు ఉపయోగిస్తున్నట్లుంది.

నేను కుర్చీలో కూర్చున్నాను.

మనసుకు కాస్త ప్రశాంతత చేకూరినట్లనిపించింది. దరీ, దాపూలేని నట్టనడి సంద్రాన కొట్టుకుని పోతున్నప్పుడు కాస్త ఆలంబనం దొరికినట్లనిపించింది. తేలిగ్గా శ్వాస తీస్తూ ఎదురుగా టేబిలుమీద ఉన్న టైంపీసువేపు చూశాను. గంట పన్నెండయింది.

నిర్మల గాజుగ్లాసు నిండుకు లైంజూస్ తెచ్చిచ్చింది.

"ఏమిటి, నిర్మలా, ఇదంతా?" కాస్త కోపంగానే అన్నాను.

"ఎండలో వచ్చావు . . . ఏదో కాస్త చల్లగా ..."

"మంచినీళ్ళుకూడా చల్లగానే ఉంటాయి."

అనవసరంగా నిర్మల నాకోసం ఖర్చుచేయడం నా కిష్టంలేదు.

"భాగ్యవంతులం కాకపోవచ్చు. కానీ, నిమ్మరసం ఇవ్వగల శక్తి ఉంది, బావా!" నా కళ్ళల్లోకి చూస్తూ నిష్ఠుర స్వరంతో అంది.

నేనన్న ఉద్దేశం వేరు. నిర్మల అర్థంచేసుకున్న విధానం వేరు. తను లేనిని నేను ఎత్తిచూపుతున్నట్లు నిర్మల అపోహపడడం నాకు నిజంగానే బాధ కలిగించింది.

అందుకనే మరొక మాట అనక మౌనంగా రసం తాగాను. తనకన్న నేను దరిద్రుణ్ణన్న విషయం తెలిసి నప్పుడు నిర్మల వైఖరి ఎలా ఉంటుందో?

నిర్మల గ్లాసు తీసుకుని వెళ్ళిపోయింది.

నేను ఆలోచిస్తూ కూర్చున్నాను.

(సశేషం)



# కోరితం ప్రాణం

పెద్ద కథ

(క్రిందటి సంచిక తరువాయి)

ఒంటిగంటకు భోజనానికి రమ్మని పిలిచింది నిర్మల. వంట గదే భోజనాల గది.

విస్తరిముందు కూర్చుంటూ నవ్వుతూ అన్నాను:

"మామ వచ్చినప్పుడు తనకు ముగ్గురు కూతుళ్లని చెప్పాడే? కానీ, కనిపిస్తున్నది ఇద్దరే! ఇంకొకరు?"

"విద్య! కాలేజీకి వెళ్లింది."

"ఏం చదువుతూంది?"

"పి. యు. సి." అన్నం వడ్డిస్తూ అంది.

కూరలు వడ్డించి విసనకర్ర తీసుకుని నాకు కాస్త దూరంగా కూర్చుంది విసురుతూ.

నాకు నవ్వు వచ్చింది.

ఇంటికి పెద్దగా తనపైన వేసుకున్న బాధ్యతకు నా కామెమీద జాలీ కలిగింది.

"అతిథి సత్కారానికి లోపం కలగకూడదనా?" మృదువుగా నవ్వి అన్నాను.

"అవును! ఎన్నాళ్ళగానో ఎదురుచూస్తున్న అతిథివి! ఈనాటికి వచ్చావు! మరి ఆ అతిథి సత్కారంలో లోపం కలిగితే ఎలాగ?" సుతారంగా నవ్వుతూ అంది.

అన్నం కలుపుతున్నవాడినల్లా చివాల్న తల ఎత్తి ఆమె కన్నుల్లోకి నిశితంగా చూశాను.

నిర్మల మెల్లగా చూపులు వాల్చుకుంది.

మెదడు ఆలోచనలతో నిండిపోయింది.

మజ్జిగ అన్నంలోకి వచ్చేంతవరకు ఇద్దరం మౌనంగానే ఉండిపోయాము.

వారిస్తున్నా వినక మళ్లీ అన్నం వడ్డించి, పెరుగు వేసింది. నిర్మల నాకోసం ఎక్కువ శ్రమ తీసుకున్నట్లనిపించింది.

ఆ మాటే అనుకుండా ఉండలేకపోయాను.

"చాలా శ్రమ కలిగించాము మేం వచ్చి."

"ఇందులో శ్రమ లేదు. బావా, సంతోషంతప్ప. మిమ్మల్నిగురించి అనుకోని రోజంటూ లేదు. మీరు రావడం మాకు నిజంగా పర్వదినం!"

"మా అంటే నన్నా? లేక అమ్మను, నన్ను కలిపా?"

ఈసారి ఓరగంట చూశాను నిర్మలవేపు.

నిర్మల తల వంచుకుని ఏదో ఆలోచిస్తూంది. లేత నీలంరంగు చీర, అదేరంగు జాకెట్టు వేసుకుంది.

చెవులకు నక్షత్రాకారంలో ఉన్న చిన్న ఎఱ్ఱరాయి కమ్మలు మెరిసీ మెరవనట్లున్నాయి.

ఎడంచేతికి రిస్టువాచీతప్ప మరే ఆభరణాలూ లేవు.

రాత్రి రైల్లో చూచినప్పటికన్న ఇప్పుడు కాస్త బాగున్నట్లనిపించింది.

కాని, నిర్మల ముఖంలోని భావా లేమిటో స్పష్టంగా చదవలేకపోయాను.

మౌనంగా భోజనం చేయసాగాము.

తరవాత చెయ్యి కడుక్కుంటూ అడిగాను:

"అసలు మామ వెళ్లిపోయేముందు కారణమంటూ ఏదన్నా ఉందా?"

"ఇంటిమీద అప్పుంది. వాళ్ళ డబ్బు అడిగారట! డబ్బు తెచ్చి ఇవ్వలేక, ఇంటిని వాళ్ల స్వాధీనంచెయ్యలేక విరక్తిచెంది ఎక్కడికో వెళ్లిపోయినట్లుంది. అప్పుడే నేను ట్రెయినింగ్ పూర్తిచేసి వచ్చాను. నాన్న వెళ్లిపోవడంతో ఆడవాళ్లమని అప్పులవాళ్ళు మామీద దయదలిచారు!" విషాదంగా నవ్వుతూ అంది నిర్మల.

'బహుశః ఆ ఉద్దేశంతోనే మామ వెళ్లిపోయారేమో?'

కాని ఆ మాట పైకి అనలేదు.

అయితే అంత పిరికివాడా మామ?

మామనిగురించే ఆలోచించసాగాను.

తరవాత నిర్మల వాళ్లమ్మను లేపి ఏదో మాత్ర ఇచ్చింది.

ఆ తరవాత వాళ్ళ భోజనాలకు లేచారు.

సిగరెట్టు కాల్చే అలవాటు ఉండడంవల్ల నేనలా లేచి వెళ్లాను. నా వెనకే సంధ్య వచ్చింది.

"ఎక్కడికి?"

"పోస్టాఫీసుకు."

ఎందుకని అడగలేదు. ఆమె చేతిలోని పాస్‌బుక్ ఆమె ఎందుకు పోస్టాఫీసుకు వెళుతూందో చెబుతూంది.

అవ్యక్తమైన బాధతో మనస్సు పీగిపోసాగింది.

మూడు గంటలకు తనకు డ్యూటీ ఉందంటూ వెళ్లిపోయింది నిర్మల.

ఏవేవో ఆలోచనలు నా మనస్సును గజిబిజిగా చేశాయి. ముఖ్యమైన ఆలోచన, ఆందోళన డబ్బుని గురించే. నిర్మల మంచిది. అలాగని బాధ్యత అంతా ఆమెమీదే వెయ్యడమా?

ఆలోచిస్తూనే నిద్రపోయాను. లేచి చూస్తే నాలుగు గంటలయింది. ముందుగదిలోకి వచ్చాను. ఎండ తీక్ష్ణంగా ఉంది. కుర్చీ అక్కడ తెచ్చి వేసుకుని కూర్చున్నాను. ఇంతలో తలుపు తోసుకుని [illegible] అమ్మాయి లోపలికి వచ్చింది. చేతిలో పుస్తకాలు [illegible] నిర్మల, సంధ్యలకన్న అందంగా ఉంది. [illegible]

[illegible]వ్రతి

ఊహించాను. అంతలో సంధ్య అక్కడకు కాఫీ తీసుకు వచ్చింది.

విద్య కళ్ళతోనే ప్రశ్నించింది ఎవరన్నట్లు.

"మన రాజత్త కొడుకు — విశ్వంబావ" అంది సంధ్య.

విద్య స్నేహపూర్వకంగా చిరునవ్వు నవ్వి లోపలికి వెళ్ళింది.

నేను ఆలోచనలలో తేలిపోతున్నాను. ఎన్ని విషయాలను గురించి ఆలోచించినా, చివరకు ఆలోచనలన్నీ డబ్బుమీదనే కేంద్రీకృతమయ్యేవి. ఈ ప్రపంచంలో డబ్బు లేకుండా బ్రతకడం ఎంత కష్టమో అనుభవంతో తెలిసివచ్చింది.

కాని, డబ్బు సంపాదించడం ఒక కళ. అది అందరికీ రాదేమో?

మనస్సు బరువుగా తయారుకావడంతో లేచి పార్కువేపు నడిచాను.

ఇంటికి తిరిగి వచ్చేసరికి ఆరుగంటలయింది.

నిర్మల అప్పుడే డ్యూటీనుండి వచ్చినట్లుంది.

విద్య ముందుగదిలో కూర్చుని చదువుకుంటూంది.

సంధ్య అమ్మచేత ఏదో రాగిస్తూంది.

అత్త గడపమీద కూర్చుని ఏదో ఆలోచిస్తూంది.

బహుశః మామ జ్ఞాపకాలతో సతమతమైపోతూందేమో?

"అలిసిపోయి వచ్చావాయె . . . ఆ వంటేదో వాళ్ళ నెవరినన్నా చేయమనకూడదూ?" అమ్మ అంది.

నిర్మల నవ్వుతూ అంది: "విద్యకు పరీక్షలు దగ్గరికి వస్తున్నాయి. చదువుకోవద్దూ? అమ్మను పొయ్యిదగ్గిరికి పంపడంలేదు. ఇక సంధ్య చిన్నపిల్ల. అదేం చేస్తుంది? ఎంత వంట? కుంపటి, స్టౌ వెలిగించామంటే గంటలో అయిపోతుంది."

నేను జాలిగా చూశాను నిర్మలవేపు.

కష్టమంతా ఒక్కరికే ఎందుకు పెడతాడు భగవంతుడు?

ఆలోచిస్తూనే కన్ను మూశాను.

సంధ్య లేపడంతో ఉలిక్కిపడి లేచాను.

భోజనానికి లేవమంది నిర్మల వచ్చి.

దగ్గిర కూర్చుని వడ్డించింది నిర్మల. ఏదీ వద్దనలేదు. పెట్టినదంతా తిన్నాను. నిర్మల ముఖంలో ఓ విధమైన సంతృప్తి రేఖలను గమనించాను.

తొమ్మిది గంటలకు అందరి భోజనాలు అయ్యాయి.

అమ్మ మంచందగ్గిరగా మంచం వేసుకుని పడుకున్నాను.

అక్కచెల్లెళ్ళు ముగ్గురు, అత్త ముందు గదిలో పడుకున్నారు.

ఆలోచనలు నన్ను వీడలేదు. కలతనిద్దరలో ఏవేవో పీడకలలు.

ఉలిక్కిపడి లేచాను.

ముందుగదిలో ఇంకా దీపం వెలుగుతూంది.

ఆ వెలుతురులో టేబిలుమీద ఉన్న గడియారం వేపు చూశాను. పదకొండు గంటలైంది. చాలా ఉక్కగా ఉంది. చెమటతో చొక్కా తడిసిపోయింది. అలా బయటికి వెళ్ళివద్దామని లేచి వెళ్ళాను.

నిర్మల పడుకుని చదువుకుంటూంది.

నా పాదాల చప్పుడుకు చూపులు తిప్పి చూసింది.

లేచి కూర్చుంటూ, "నిద్రపట్టలేదా? ఎక్కువ ఉక్కగా ఉంది కదూ? విసనకఱ్ఱ తెస్తానుండు" అంటూ నేను వారిస్తున్నా వినక లోపలికి వెళ్ళి విసనకఱ్ఱ తెచ్చింది.

ఆమె చదువుతూ వదిలివెళ్ళిన పుస్తకాలవేపు చూశాను.

వారపత్రిక ఒకటి, సుప్రసిద్ధ రచయిత కథల సంపుటి ఒకటి అక్కడ ఉన్నాయి.

ఆమె ఓపికకు విస్తుపోతూ, "ఇంత ప్రొద్దుపోయాక ఇంకా చదవకుంటేనేం?" అన్నాను.

"చిన్నప్పటినుండి సాహిత్య పఠనంమీద మంచి అభిరుచి ఉంది. ఒక మంచి కథ చదివిన రోజు మనసుకు తృప్తిగా ఉంటుంది. పరుగులుతీసే మనస్సును పట్టిఉంచి చాలాసార్లు సాయం చేసింది ఈ సాహిత్య పఠనమే బావా!" చిరునవ్వుతో అంది.

విస్ఫారిత నయనాలతో చూశాను నిర్మల కన్నుల్లోకి.

నిర్మల మెల్లిగా చూపులు వాల్చుకుంది.

అక్కడ నిర్మల సరిగ్గా అర్థం కాలేదు నాకు.

"అయితే సాహిత్యమనే పదం నీపట్ల నిజంగానే సార్థకమైందన్న మాట?" నవ్వుతూ అన్నాను.

నిర్మల చిరునవ్వే అందుకు సమాధానమైంది.

"కానీ, ఒక్క సందేహం. నువ్వు చదివే పుస్తకాలన్నీ

> **శరీరధారులకు మరణమే ప్రకృతి! జీవితమే వికృతి! ఒక్క క్షణమయినా ఊపిరి పీల్చగలిగిన ప్రాణి ఎంతటి భాగ్యశాలి!**
>
> —కాళిదాస మహాకవి

సాహిత్యంలోకి చేరుతాయా?"

"చాలావరకు."

నేను కుర్చీలో కూర్చుని మెల్లగా విసురుకోసాగాను విసనకఱ్ఱతో. కాస్త హాయిగా ఉన్నట్లనిపించింది.

"నేను డాక్టరుతోమాట్లాడాను,బావా! రేపుఉదయం డాక్టరుదగ్గిరికి తీసుకు వెళ్ళు అత్తను. నేనూ వచ్చేదాన్నేకాని, ప్రొద్దున్నే డ్యూటీ ఉంది నాకు. నాకు బంధువని తెలిశాక ఆమె డబ్బుతీసుకోదు. అయినా, ఇస్తే సంతోషిస్తుంది." ఆదరంగా నవ్వుతూ అంది.

నేను బరువుగా నవ్వాను.

"అలా ఉన్నాయి మన హాస్పిటల్సు!"

నిర్మల తల వాల్చుకుంది.

నిర్మలమీద సానుభూతి క్షణక్షణానికీ పెరిగి పోతుంది నాలో.

కాని, నా సానుభూతివల్ల లాభం ఏమిటి? ఆమెకున్న బరువులు, బాధ్యతలు చాలవన్నట్లు మరికొన్ని బాధ్యతలు తెచ్చి ఆమె నెత్తిన వేశాను.

భగవంతుని దయవల్ల నా కో చిన్న ఉద్యోగం దొరికితే ఎంత బాగుండును?

కాని, నా ఆశేకాని నా కెలా దొరుకుతుంది ఉద్యోగం?

ఈ కాలంలో ఉద్యోగం సంపాదించడంకన్న కత్తిమీద నడవటం ఎంతో సులభం!

లంచం అన్నా ఇవ్వాలి, రికమెండేషన్ అన్నా కావాలి. రెండూ లేవు నాకు.

ఉన్నా నే నలాంటి మార్గాల్లో వెళ్ళలేను.

కానీ, ఎన్నాళ్ళు నిర్మలమీద? . . .

ఆ భావనతో గుండెలు బరువుగా తయారయ్యాయి. అప్రయత్నంగానే ఒక వేడి నిట్టూర్పు వెలువడింది.

"ఏమిటి, బావా, అంత దీర్ఘాలోచనలో మునిగి పోయావు?"

"నీకున్న బరువు బాధ్యతలు చాలవన్నట్లు నా బాధ్యతను తెచ్చి నీమీద వేశాను. అది న్యాయం కాదని తెలుసు. అయినా, ఇన్ని బాధ్యతలు మోస్తూ ఈ బాధ్యతలన్నీ భరించడం కష్టంగా లేదూ? వీటినుండి దూరంగా తప్పించుకునిపోవాలనిపించటం లేదూ?" విసనకఱ్ఱ కళ్ళవరకు అడ్డుపెట్టుకుని నిర్మల ముఖం లోకి చూస్తూ అన్నాను.

నిర్మల నావేపు చురుక్కున చూసింది. నిష్ఠురస్వరంతో అంది:

"ఇందులో నువ్వు నామీద వేసిన బరువు బాధ్యతలు ఏం లేవు, బావా! ఎన్నాళ్ళకో ఈనాడు వచ్చారు. వచ్చి ఒక్కరోజు కాలేదు! ఈలోపల నేను చేసింది ఏమీ లేదు. బంధువులమన్నాక ఒకరి కష్టసుఖాలను మరొకరు పంచుకోకుంటే ఇక ఆ బాంధవ్యమెందుకు బావా?" అంటూ క్షణకాలంపాటు నా కన్నుల్లోకి నిశితంగా చూసి తిరిగి అంది:

"శక్తికిమించిన బరువు బాధ్యతలను మోస్తున్నా నన్నావు. వాటినుండి తప్పించుకునిపోవాలన్న కోరిక లేదా అని అడిగావు. అడిగావు గనక చెబుతున్నాను, బావా! నేను మోస్తున్న ఈ బాధ్యతల బరు వెంత? చాలా స్వల్పం. నాకంటె ఎక్కువ బరువు బాధ్యతలనుమోస్తున్న ఆడపిల్లలు ఈ కాలంలో ఎందరులేరు? నేను నాన్నలాగ బాధ్యతలకు భయపడి దూరంగా పారిపోతే ఇక వీళ్ళ గతేమిటి?" కంఠంలో ఏలాంటి మార్పూ లేదు.

"పారిపోవడమంటే . . . " అడిగాను.

నిర్మల మెల్లిగా తల పంకించి అంది: "ఊహు . . . అలాంటి భావం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో అలాంటి ఆలోచనలకే స్థానం లేదు. విద్య తెలివిగలది, బావా! ఎలా గునైనా దాన్ని ఎం. బి. కి పంపాలి. దాని చదువు పూర్తి అయ్యాక నా విషయం ఆలోచిస్తాను. నెలకు యాభై చొప్పున అప్పుకు కడుతున్నాను. విద్య చదువుకని పోస్టాఫీసులో ఏభై వేస్తున్నాను. మిగిలిన దానితో అతి నిరాడంబరంగా జీవిస్తున్నాము. అందుకనే ఈ ఇల్లు ఇలా ఉన్నా దీని విషయం పట్టించుకోలేదు." చూపులు వాల్చి మెల్లని కంఠంతో అంది.

నేను మౌనంగా నిర్మల ముఖంలోకి చూస్తూండి పోయాను.

నా కళ్ళముందే చకచకా నడిచివెళ్ళి నిర్మల మహోన్నతాదర్శ శిఖరాలను చేరుకున్నట్లనిపించింది.

అంతవరకూ ఒక సామాన్య వ్యక్తిగా తలచిన నిర్మల సామాన్యురాలు కాదనిపించింది. నిర్మలపట్ల కలిగిన గౌరవం, ఆరాధన హృదయాన్ని నెత్తావితో నింపివేశాయి.

ఆ త్యాగనిరతికి హృదయం నిశ్శబ్దంగా నమోవాకా లర్పించింది.

నిర్మల పక్క నన్ను ఉంచుకుని పోల్చుకున్నాను.

అమ్మ బాధ్యత ఒక్కటే నామీద ఉంది.

బి. ఎ. వరకు నాన్న చదువు చెప్పించారు.

చేసిన అప్పుకు, మిగిలిన ఆస్తికి సరిపోయింది.

అయినా, ఒక్కోసారి నా కేదో అన్యాయం జరిగినట్లు బాధపడేవాడిని. అమ్మమీద నా విసుగును, చిరాకును చూపించేవాడిని.

ఈ రోజు అవన్నీ తలుచుకుంటే నా హృదయం సిగ్గుతో కుంచించుకుపోతుంది.

లోకరీత్యా బాధ్యతలు మోయవలసినవాడు మగవాడు. అలాంటిది. . . ఆడపిల్లలకు చదువు ఎందుకు అన్నవారికి నిర్మలనుచూపితే బాగుండు ననిపించింది.

ఆమెను చేపట్టేవాడు నిజంగా అదృష్టవంతుడు!

అంతటి అదృష్టం నాకు ఉందా?

"రాత్రంతా నిద్ర లేదుగా? ఇక పడుకో, బావా?"

వెళ్లి పడుకున్నాను. ఏవేవో ఆలోచనలతో మెద డంతా గజిబిజిగా ఉంది. నిద్ర సరిగా పట్టలేదు.

ఐదు గంటలకే లేచి పెరట్లోకి వెళ్లాను. నిర్మల అప్పటికే లేచి వంటగదిలో ఏదో పని చేస్తూంది.

ముఖంకడుక్కుని వెళ్లాను. టీ ఇచ్చింది.

"ఒక్కమాట చెబుతాను, బాధపడవు కదా?"

"ఏమిటి?"

లోపలికి వెళ్లి వంద రూపాయల కాగితం తెచ్చి నా చేతిలో ఉంచబోతూ, "ఈ డబ్బు నీదగ్గిర ఉంచు, బావా!" అంది.

మా ఇద్దరి కళ్లూ క్షణకాలంపాటు కలుసుకున్నాయి.

నేను చివాల్న తల తిప్పుకుంటూ, "దానం చేస్తున్నావా, నిర్మలా?" అన్నాను నిష్ఠుర, కటు స్వరంతో.

నిర్మల నవ్వుతూ అంది:

"దానంకాదు, బావా! అప్పుగానే తీసుకో."

నా మనస్సెందుకో వికలమైపోయింది.

నిర్మల మంచితనం మరీ భరించరానిదయిపోతూంది.

తీసుకోవడమా, వద్దా అన్న ఆలోచనలో మునిగి పోయాను.

"ఎందు కంత ఆలోచన? ఊరకే నే నివ్వడంలేదు. ఇచ్చినా నువ్వు తీసుకోవు. ఉన్నప్పుడు ఇద్దువుగానీ తీసుకో, బావా!"

తీసుకోమని అవసరం ఒత్తిడిచేస్తూంది.

అభిమానం వద్దంటూంది.

"ఇప్పుడు నా దగ్గిర డబ్బు. . . "

నిర్మల మధ్యలోనే అడ్డువచ్చి అంది:


"లేదని తెలుసు, బావా!"

వెంటనే లొంగిపోవడం నా కిష్టంలేకపోయింది.

"నువ్వు పొరబడ్డావు. . ." నేను చూపులు పక్కకు తిప్పుకుంటూ అన్నాను.

"ఎందుకు, బావా, నాదగ్గిర నీకంత దాపరికం? పరాయిదాన్నయినట్లు ఎందు కలా దూరంగా ఉంచు తావు? నీ కష్టాలను నాతో పంచుకోకూడదా? కనీసం చెప్పుకునేందుకుకూడా తగనా? అంతేకాదు, బావా. నీ కిప్పుడు ఉద్యోగం లేదనికూడా నాకు తెలుసు." బాధ తప్త స్వరంతో అంది.

అందుకు నే నాశ్చర్యపోలేదుగానీ, ఉద్యోగం లేదని తెలిసీకూడా నిర్మల నన్ను అంత ఆదరంగా, ఆప్యా



బింబ ప్రతిబింబాలు — ఫోటో—బ్రహ్మదేవ్ (డెహరాడూన్)

యంగా చూడడమే నా కెక్కువ ఆశ్చర్యాన్ని కలిగించింది. నేను నా ఆశ్చర్యంనుండి కోలుకోక ముందే నిర్మల ఆ నోటును నా చేతిలో కుక్కి తన పనిమీద వెళ్లి, పూరీలు ఒత్తుతూంది. నే నక్కడే కూర్చున్నాను.

నేను బరువుగా నిశ్వసిస్తూ అన్నాను:

"ఈ బాధలకూ, బరువులకూ అంతం లేదు. చెప్పుకుంటే తరిగేవి కావు. తీరేవి కావు. సాయం మటుకు ఎంతని, ఎవ్వాళ్లని తీసుకోను?"

"ఆత్మీయులతో బాధ్యతలు, బరువులు పంచు కుంటే వాటి భారం తప్పకుండా తగ్గుతుంది, బావా!" మధురహాసం చేస్తూ అంది నిర్మల.

నిజమేననిపించింది.

మంచి మల్లెల సువాసనలా మనస్సునంతా నింపింది నిర్మల నవ్వు.

రాత్రి ఉన్న నిరాశ, నిస్పృహ ఇప్పుడు లేవు నాలో. ఏదో కొత్త ఉత్సాహం, సంతోషం, సంతృప్తి నా హృదయంలో చోటుచేసుకున్నాయి.

నిర్మల ఆరుగంటలకల్లా వెళ్లిపోయింది. విద్య ఎక్స్ట్రా క్లాసు ఉందంటూ వెళ్లింది. సంధ్యే కాఫీ, టిఫినూ తెచ్చి పెట్టింది.

ఎనిమిదిన్నరకు అమ్మను తీసుకుని డాక్టరమ్మ ఇంటికి వెళ్లాను, నిర్మల చెప్పిన గుర్తునుబట్టి.

ఊరికి కాస్త వెలుపల విశాలమైన ఆవరణలో మధ్య ఉన్న అందమైన మేడముందు రిక్షా ఆగింది. గేటుదగ్గిర కుక్కగాని, గూర్ఖాగాని లేకపోవడంవల్ల గేటు తీసుకుని లోపలికి వెళ్లాము. మెట్ల కిరుపైపులా క్రోటనుమొక్కలున్న కుండీలు అందంగా అమర్చబడి ఉన్నాయి. ద్వారాలకు, కిటికీలకు ఉన్న అందమైన కర్టెన్లు రెపరెపలాడుతున్నాయి. వరండాలో కుర్చీలో కూర్చుని ఆనాటి పేపరు చూస్తూంది డాక్టరమ్మ. నమస్కరించి నిర్మల పంపినట్లు చెప్పాను.

వెంటనే అమ్మను లోపలికి తీసుకువెళ్లింది పరీక్షించేందుకు. తిరిగి వచ్చి నాతో అంది:

"ఆమెకు ఎక్కువ విశ్రాంతి, మంచి ఆహారం కావాలి. హాస్పిటల్లో చేర్పించండి. నిర్మల చూసు కుంటుంది. మంచి మందులు వాడదాము. నెలరోజుల్లో ఆమె పూర్తిగా కోలుకోగలదు. అవసరమైతే వేరే పరీక్షలన్నీ చేస్తాను." కంఠం మృదువుగా లేకపోయినా, కటువుగామటుకు లేదు.

అందుకు నేను సంతోషించాను.

వందరూపాయలకు వచ్చేటప్పుడు చిల్లర మార్చి తెచ్చాను.

అందులోనుండి మూడు పది రూపాయల కాగితాలు తీసి టేబిలుమీద పెట్టాను.

అది నా మనస్సాక్షికి విరుద్ధంగా చేసిన పని.

ఆకలిగా ఉన్నప్పుడు అన్నంవేపు ఎలా చూస్తారో, అలా చూసింది ఆ డబ్బువేపు ఆమె.

మాటమాత్రానికయినా వద్దనలేదు.

వెంటనే డబ్బుతీసుకుని పిడికిట్లో పదిలపరిచింది!

డబ్బున్నవాళ్లకే డబ్బు సంపాదించాలన్న ఆశ ఎక్కువేమో?

ఆమెకు శ్రమ ఇచ్చినందుకు నొచ్చుకుంటూ, వందనాలర్పించి రోడ్డుమీదికి వచ్చాను.

అమ్మను రిక్షాలో ఎక్కించి హాస్పిటల్‌కు పోనివ్వ మన్నాను.

నాలుగు రోజులు జరిగిపోయాయి. అమ్మ ముఖంలో కాస్త కాంతి వచ్చినట్లనిపించింది. లేక అది నా భ్రమో తెలీదు. అత్త, విద్య రెండు మూడు రోజుల కోసారి వెళ్ళి అమ్మను చూచి వచ్చేవాళ్ళు. సంధ్య తరుచు నాతో వచ్చేది. అమ్మ కేమన్నా కావలిసిఉన్నా తీసుకువెళ్లి ఇస్తూండేది. అత్త నలుగురిలో ఉన్నా ఒంటరిగా జీవిస్తున్నట్లనిపించేది నాకు. ఎప్పుడన్నా ఈ లోకం లోకి వచ్చినప్పుడు ఇంటి విషయాలు అడిగేది. విద్య ఎక్కువగా మాట్లాడే రకం కాదు. ఎప్పుడూ చదువుకుం టూండేది. నిర్మలకు హాస్పిటల్ పని, ఇంటిపని. అందు వల్ల ఎక్కువకాలం నేను సంధ్యతోనే గడిపేవాడిని.

నిర్మల ఆతిథ్యంలో, ఆదరణలో, ఆప్యాయతలో వెలితి అన్నది లేదు. కాని, ఎన్నాళ్లలా కూర్చుని తినడం? పెద్దమామనన్నా అడిగి ఓ చిన్న ఉద్యోగం సంపా దించుకుంటే బాగుండుననిపించింది. అమ్మను సలహా అడిగాను. పెద్దమామదగ్గిరికి వెళ్ళి తన నొక్కసారి వచ్చి చూచి వెళ్లమని చెప్పమంది. ఇల్లెక్కడో అమ్మ నడిగి తెలుసుకుని, ఒక రోజు సాయంత్రం పెదమావు ఇంటికి వెళ్లాను. పరిస్థితుల ఒత్తిడివల్ల ఇష్టంలేని పని చేయవలిసివచ్చింది. రెండంతస్తుల పెద్ద మేడ. ముందు ఆవరణలో చిన్న తోట. తోటలోనే ఓ పక్క కారు గారేజి. కాసేపు గేటుదగ్గిరే తచ్చాడాను. గుండె లదురుతున్నాయి. ఏదో భయం నన్నావరించింది. ఎక్కడికన్నా వెళ్లాలంటే నాకు మొదటినుండీ భయమే. అక్కడ ఎలాంటి సత్కారానికి గురికావలిసిఉస్తుందో నన్న భయంవల్లనే సాధ్యమైనంతవరకూ ఎక్కడికీ వెళ్లకుండా తప్పించుకునేవాడిని. అదీగాక ఇది ఎన్నాళ్ల క్రితమో తెగిపోయిన బంధం. నేను వెళ్లి అతికించ బోయి అపహాస్యం పాలవుతానేమో? వణుకుతున్న చేత్తో గేటు తలుపు నెట్టాను. అదురుతున్న గుండెలతో లోపలకు అడుగు వేశాను.

కర్టెను కొద్దిగా తొలగించి లోపలకు చూశాను. విశాలమైన గది. మధ్యఉన్న సోఫాల్లో ఇద్ద రమ్మాయిలు, ఒక అబ్బాయి కూర్చుని పేక ఆడు తున్నారు. ఇద్దరమ్మాయిలూ అందంగా ఉన్నారు. ఇద్దరిలో పెద్దమ్మాయి మరీ అందంగా ఉంది. తెలుపు, పసుపు కలిసిన శరీరచ్ఛాయ. గుండ్రని ముఖం. సంపంగి లాంటి నాసిక. గులాబిరేకులవంటి పెదవులు. వంకి నొక్కుల జుత్తు. మెరుస్తున్న శరీరకాంతి. తెల్లని పెత్తని సిల్కుచీర కట్టుకొనిఉంది. పైటమీద ఉన్న ముత్యాలదండ ఆమె కదిలినప్పుడల్లా సవిలాసంగా కదులుతూంది. చెవులకున్న రింగులు [illegible] తాకి ముద్దుపెట్టుకుంటున్నట్లున్నాయి. [illegible] రెడు జడలు వేసింది. రెండో [illegible] కూడా అలాగే ఉంది.

అంత అందమైన ఆడపిల్లను నే [illegible] చూడలేదు.

ఆ అబ్బాయి పొడవుగా, [illegible] ఉన్నాడు.

ధైర్యాన్నంతా కూడదీసుకుని, "[illegible] రున్నారా?" అన్నాను.

నా కంఠస్వరంలో ఏదన్నా ప్రత్యేకత ఉందో, లేక మరేదన్నా కారణమో నాకు తెలియదుకాని, వాళ్ళు ముగ్గురూ ఒక్కసారి కళ్లెత్తి నావేపు చిత్రంగా చూసి తిరిగి ఆటలో మునిగిపోయారు.

నేను వాకిలిదగ్గిరే మరికొన్ని క్షణాలు నిలుచున్నాను.

చిన్నమ్మాయి ఏదో ఛలోక్తి విసిరినట్లుంది ముగ్గురూ కలిసి నవ్వుకున్నారు.

బహుశః నన్నుగురించేనేమో?

తల కొట్టివేసినట్లయింది.

మళ్లీ అడిగాను. ఈసారి కాస్త గట్టిగానే అడిగాను.

పెద్దమ్మాయి వేలితో వరండాలోని గదివేపు చూపింది.

ఆ వేపు నడిచాను. అదే సమయానికి పెదమామ కర్టెను తొలగించుకుని వరండాలోకి వచ్చాడు.

ఆయన కాసేపు ఎగాదిగా నావేపు చూసి, "నువ్వటోయ్! విశ్వానివా?" అన్నాడు.

"నేనే!" చిన్నగా నవ్వి అన్నాను.

"ఎప్పుడు వచ్చావు? అమ్మ బాగుందా?"

వచ్చిన విషయం చెప్పాను నేను.

అమ్మ ఆరోగ్యం బాగాలేదని చెప్పినప్పుడు ఆయన బాధపడ్డాడు.

"వీలుచూసుకుని ఈ రోజో రేపో వస్తానని చెప్పు.

> **నమ్మిక**
>
> **మహిళమీద, దైవంమీద నమ్మిక లేకపోవడం మానవాత్మ కత్యంత విచారకరమయిన విషయం.**
>
> —అలెగ్జాండర్ స్మిత్

మీ అత్తను చూశావా! లోపలకు పద పోదాం" అన్నాడు ముందు నడుస్తూ.

నేను ఆయనను అనుసరించాను. అమ్మాయిలున్న దగ్గిర ఆగాడు.

"ఇందూ! శ్యామా! ఈ అబ్బాయి ఎవరో తెలుసా? మీ రాజత్త కొడుకు!" అన్నాడు నవ్వుతూ.

వాళ్లుముగ్గురూ తలెత్తి చూసి మందహాసం చేశారు.

నేను చిరునవ్వు నవ్వాను.

మామ ముందుకు సాగాడు.

"ఆ అబ్బాయి నాన్న లాయరు. నాకు మంచి స్నేహితుడు. తరుచు మనింటికి వస్తూంటాడు" అన్నాడు మామ.

లోపలికి వెళ్లాక అత్తను పిలిచాడు. ఆమె వచ్చింది.

[illegible] చూశా నామెను. ఇప్పుడు బాగా లావయింది.

మామ అన్నాడు: "మన రాజమ్మ కొడుకు. [illegible] చిన్నప్పు డెప్పుడో చూశావు కదూ?"

ఆమె నావేపు ఎగాదిగా చూస్తూండిపోయింది.

"హాస్పిటల్లో ఉందిట రాజమ్మ."

"ఏం?"

"కడుపు నొప్పిట."

"మీ ఇల్లు వేలం వేశారు కదూ?" అత్త అడిగింది.

తల ఊపాను ఔనన్నట్లు.

"ఉద్యోగం చేస్తున్నావా?"

"ప్రస్తుతం లేదు."

"మరి ఎలా జరుగుతూంది?"

ఆ ప్రశ్నకు జవాబు చెప్పలేకపోయాను.

కళ్లల్లో నీళ్లు తిరిగాయి.

"వెళతాను, మామా! అమ్మ ఎదురు చూస్తూంటుంది."

"ఉండు, కాఫీ తీసుకుని పోదువుగాని" అన్నాడు మామ.

కొన్ని క్షణాలు జరిగినా అత్త అక్కడినుండి కదలలేదు.

కాఫీ ఇచ్చే ప్రయత్నంలో ఆమె లేదని తెలుసు కున్నాక వెళుతున్నానని చెప్పి వచ్చేశాను.

వస్తూంటే శ్యామల అంది:

"నువ్వు విశ్వానివా? చిన్నప్పు డొకసారి మా ఇంటికి వచ్చావు. గుర్తుందా?"

నేను తల ఊపాను.

"అప్పుడే వెళుతున్నావేం?" ఇందిర అంది.

ఏం చెప్పాలో తోచలేదు.

"పనుంది." చప్పున అబద్ధమాడాను.

"ఇక్కడే ఉంటున్నావా?"

"ఊ! . . ."

"రేపు వస్తావా?" ఇందిరే అంది.

వస్తానన్నట్లు తల ఆడించాను.

వీథిలోకి వచ్చి పడ్డాను. ఆ ఇంట్లోని ఆదరణలో, ఆప్యాయతలో పరిపూర్ణత లోపించినట్లనిపించింది.

గొప్పవాళ్ల ఇళ్లల్లోని ఆదరణ అంతేనేమో అని సరిపెట్టుకున్నాను.

అత్త ఒకమోస్తరు మనిషి మొదటినుండీ. మామ తరఫువాళ్లంటే ఆమెకు గౌరవభావం లేదు. తక్కిన వాళ్ళు ఆదరంగానే మాట్లాడారనిపించింది.

ఇందిర రూపం హృదయఫలకంమీద చెరగని ముద్ర వేసింది.

మధురమైన ఊహాజగత్తులోకి రివ్వున ఎగిరి పోయింది మనోవిహంగం!

ఆ మరునాడు సాయంత్రం నేను అమ్మ దగ్గి రున్నప్పుడే మామ వచ్చాడు.

ఆమె ఆరోగ్యం విషయం అడిగాక అవీ ఇవీ మాట్లాడుకున్నాం కాసేపు.

"వాడి కేదన్నా ఉద్యోగం చూసిపెట్టన్నా! నీ మేలు మరిచిపోను" అంది అమ్మ.

"అలాగే చూస్తాలే" అన్నాడు మామ.

మరికాసేపు ఉండి, "మరోసారి వీలు చూసుకుని వస్తా" అంటూ వెళ్లిపోయాడు.

మరో వారం జరిగిపోయింది. అమ్మ ఆరోగ్యం కాస్త మెరుగ్గా ఉన్నట్లనిపించింది. ఈలోపల పెదమామ మరోసారి వచ్చాడు.

"మీ అత్త, ఇందిర, శ్యామలకూడా రావాలనుకుం టున్నారు రాజమ్మను చూడను" అన్నాడు.

కాని, వాళ్లెవరూ రాలేదు. నే నొకసారి వెళ్లాను వాళ్లింటికి. ఆ రోజు ఇందిర ఇంట్లో లేదు. శ్యామలతో కాసేపు మాట్లాడి వచ్చేశాను.

(సశేషం)